

మిత్రహిల్స్ కాలనీలో సమస్యలు పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

కాలనీలో సమస్యలు పరిష్కరిస్తాం: కార్పొరేటర్ నార్నె

హైదర్‌గర్, ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ మిత్రహిల్స్ కాలనీలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై జీహెచ్ఎంసీ, ఎలక్ట్రికల్ సిబ్బందితో కలిసి ఆదివారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీలో వీధి దీపాలు పనిచేయడం లేదని, కుక్కల బెడద ఎక్కువగా ఉందని చెప్పడంతో తక్షణమే స్పందించి కాలనీలో పర్యటించడం జరిగిందన్నారు. దగ్గరుండి కాలనీలో కొత్తలైట్లు వేయించామని, అదేవిధంగా పలు కాలనీల్లో ప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు, తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ కాలనీలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉండటం జరుగుతుందని, డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ స్ట్రీట్ లైట్ సుధాకర్, లైన్‌మెన్ కాళీ, కాలనీ వాసులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

బాలానగర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): అగ్నిమాపక సిబ్బంది సేవలను ఎప్పటికీ మర్చిపోలేమని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఫైర్ సిబ్బంది ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, సనత్‌నగర్ ఫైర్‌స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సీహెచ్ పూర్ణకుమార్, లీడింగ్ ఫైర్ మెన్ పోతుల రాజుతో కలిసి తలసాని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సనత్ నగర్ ఫైర్ సిబ్బంది అర్జున్, ఎంకే ప్రసాద్, కె. రాజశేఖర్ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మాధవరావు

గచ్చిబౌలి, ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి మండలం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మాధవరావు నియమితులయ్యారు. ఈ మేరకు జాయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను అందుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం నుంచి ఎన్నో పోరాటాలుచేసి విద్య, వైద్యం ఉపాధి రంగాల్లో అవకాశాల కోసం అవిశ్రాంతంగా పోరాటాలు చేసి హక్కులను సాధించుకున్నామన్నారు. అదే స్ఫూర్తితో రాజకీయంగా చట్ట సభల్లో బీసీల జనాభా ప్రకారం దామాషా పద్ధతిలో అవకాశాల కోసం సంఘటితమై కలిసికట్టుగా పనిచేయాలని మాధవరావుకు సూచించారు. శేరిలింగంపల్లి మండలంలో బీసీలను సమన్వయపరచి అవగాహన కల్పించి వారి ఐక్యత కోసం పనిచేయాలన్నారు.

త్యాగరాయ గాన సభలో పుస్తకావిష్కరణ

అల్లాపూర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్‌కు చెందిన ప్రముఖ రచయిత యలమర్తి అనురాధకు చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో జరిగిన అంతర్జాతీయ ఉగాది సమ్మేళనానికి ఆహ్వానం లభించింది. సాంస్కృతిక కళాసారధి, సింగాపూర్, వంశీ ఇంటర్నేషనల్-వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు రచయితల, కవుల సాహిత్య కృతులను వేదికన ఆవిష్కరించారు. ఇందులో భాగంగా యలమర్తి రచించిన అను'రాగాలు' కథల సంపుటి పుస్తకావిష్కరణ జనని కృష్ణ, బొల్లినేని కృష్ణయ్య, విక్రమ్ సేన్, వంశీ రామరాజు, రాధిక మంగినపూడి, సుంకర శైలజ చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా యలమర్తి అనురాధ 'శివప్రబోధం' అనే కవితను చదివి వినిపించి పలువురి మన్ననలు పొందారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

● కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్

బాలానగర్, ఏప్రిల్ 13(ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించేందుకు ప్రయత్నించాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ విద్యార్థులకు పిలుపు నిచ్చారు. బాలానగర్ డివిజన్ నవజీవన్‌నగర్ స్కూల్లో ఆదివారం జరిగిన ఇంటర్ స్కూల్ వాలీబాల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, చెడు మార్గం వైపు వెళ్లకుండా క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ భవిష్యత్‌ను అందంగా తీర్చి దిద్దుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పుష్పారెడ్డి, శ్రీకాంత్, శివకుమార్‌గౌడ్, లక్ష్మయ్య, రామ్మోహన్, అస్లాం, శివచౌదరీ, గోవింద్ పాల్గొన్నారు.



సీనియర్ జర్నలిస్ట్ నాగరాజుకు నివాళులు అర్పిస్తున్న బండిరమేష్

జర్నలిస్ట్ నాగరాజుకు నివాళి

బాలానగర్, ఏప్రిల్ 13(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నాగరాజుకు కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండిరమేష్ నివాళులర్పించారు. నిజాంపేటలోని నాగరాజు నివాసానికి వెళ్లి అతడి మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

డబుల్ బెడ్రూం ఇళ్లపై జనం ఆశలు

మంత్రి ఆదేశాలతో పెండింగ్ పనుల్లో కదలిక

త్వరలో పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): పేదోడి సొంతింటి కల నెరవేరనుందా? 2016-17లో డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుందా? 2023లో అర్హుల జాబితాలో ఉన్న వారికి త్వరలోనే ఇండ్లు కేటాయించనున్నారా? అంటే అధికార యంత్రాంగం అవుననే చెబుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చివరి ఏడాదిలో నాలుగు దశల్లో 65వేల కుటుంబాలకు లాటరీ ద్వారా ఇండ్లు కేటాయించింది. మిగిలిన ఇండ్లను కూడా పనులు పూర్తిచేసి అదే పద్ధతిలో ఇండ్లు కేటాయించాలని గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నుంచి ఆదేశాలు రావడంతో పనుల్లో వేగం పెరిగింది. త్వరలోనే మిగిలిపోయిన ఇండ్లకు లాటరీ ద్వారా లబ్ధిదారులకు కేటాయిస్తారని అధికారులు చెబుతున్నారు.

అర్హులుగా 8000 మంది

కూకట్‌పల్లి నియోజకవర్గంలో డబుల్ బెడ్రూం పథకానికి 8వేల మంది వరకు అర్హత సాధించారు. వీరికి దశల వారీగా ఇప్పటికే 2,500 మంది వరకు ఇండ్లు అలాట్ చేశారు. ఇప్పటికే డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చిన వారికి ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరు కాదు. దీంతో త్వరలో జరగనున్న పంపిణీలో మరికొందరికి ఇండ్లు కేటాయిస్తే ఇందిరమ్మ పథకం మీద భారం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. ఇక్కడ నివాసం ఉంటున్న వారికి కొల్లూరు, బాచుపల్లి, నిజాంపేట్, దుండిగల్ ప్రాంతాల్లో డబుల్ ఇల్లు కేటాయించారు. కొందరు ఇప్పటికే ఆయా గృహాల్లో చేరగా మరికొంత మంది పిల్లల చదువును దృష్టిలో పెట్టుకొని వేసవి సెలవుల్లో జాయిన్ అయ్యే పనిలో నిమగ్నమయ్యారు. కైతాపూర్ విలేజ్‌లో 144 డబుల్ ఇండ్లు నిర్మించి నాలుగేళ్లు అవుతున్నా ఇంత వరకు ఎవ్వరికీ కేటాయించలేదు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో నిర్మించిన ఏకైక డబుల్ ఇండ్ల గృహ సముదాయం ఇదే అని చెప్పవచ్చు. బాలానగర్ ప్రాంతంలో నిర్మించినా అక్కడి ఇండ్లను తొలగించి నిర్మించి వారికే ఇచ్చారు. కానీ ఇక్కడ అలా కాదు.. ఖాళీ ప్రదేశంలో నిర్మించారు. కూకట్‌పల్లి ప్రాంతంలో ప్రభుత్వ జాగా లేకపోవడంతో ఎక్కువగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిర్మించిన గృహ సముదాయాల్లోనే గ్రేటర్ వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలతో పాటు ఇక్కడి వారికి కేటాయించారు. త్వరలో జరగబోయే పంపిణీ కూడా గతంలో లాగే చేస్తే బాగుంటుందని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు అందినట్లు సమాచారం. పెండింగ్ పనుల్లో వేగం పెంచారు. లిఫ్టులు, జనరేటర్లు, మోటారు ఇతర్రతా పనులు చేస్తూనే తాజాగా పెయింటింగ్ పనులు పూర్తిచేసి త్వరలోనే లబ్ధిదారులకు కేటాయించే యోచనలో ఉన్నారు. అల్లాపూర్, మూసాపేట్, ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ల నుంచి ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాదని తెలిసినా దరఖాస్తు చేసిన వారు వేలల్లో ఉన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉండి మనం ఎందుకు దరఖాస్తు చేయకూడదనే ఆలోచనలో చాలా మంది దరఖాస్తు చేశారు. జాగా ఉన్న వారికి ఇందిరమ్మ పథకం కింద ఇంటిని నిర్మించుకునే అవకాశం ఉంది.



కైతాపూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్రూం గృహ సముదాయం

లక్కీడిప్ ద్వారానే కేటాయింపు

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ ఇండ్ల కేటాయింపు లబ్ధిదారుల జాబితా నుంచి లక్కీడిప్ నిర్వహించారు. దీని వల్ల ప్రజాప్రతినిధుల మీద ఒత్తిడి తగ్గిందని చెప్పవచ్చు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ, రాజీవ్ గృహకల్ప, జేఎన్ఎన్ఆర్ఎం ఇండ్ల మాదిరిగా ప్రజాప్రతినిధులు, నాయకుల జాబితా ప్రకారం ఇచ్చేవారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న డబుల్ ఇండ్ల వరకు లక్కీ డిప్ మంచిదేనని తాజాగా ప్రభుత్వ పెద్దలు కూడా కలెక్టర్ల సమక్షంలో చేయాలని ఆదేశాలు ఇచ్చారట. మిగిలిన డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపు మాత్రం లక్కీ డిప్ ద్వారానే ఇచ్చే ఆలోచనలో ఉన్నారట.

ఏదో ఒకటి ఇస్తే చాలు

ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రజాపాలనలో ఇంటి జాగా లేకున్నా ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేశారు. స్థలం ఉండి ఇల్లు కట్టుకుంటామంటే దశల వారీగా రూ.5లక్షలు ఇస్తామని ప్రభుత్వం చెబుతుంది. కానీ స్థలం లేకున్నా ఇందిరమ్మ పథకానికి దరఖాస్తు చేసుకోవడంతో అర్హత ఉందా? లేదా అని జీహెచ్ఎంసీ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించారు. కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ పరిధిలో అయితే సుమారు 80వేల దరఖాస్తులు వచ్చాయి. కానీ వీటిలో ఎంత మంది అర్హత అనే జాబితా మాత్రం ఇంత వరకు విడుదల చేయలేదు. దీంతో డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు చేస్తే గతంలో అర్హుల జాబితాలో ఉన్న వారికి వస్తాయని పేదలు ఎదురుచూస్తున్నారు. తమకు ఇందిరమ్మ ఇల్లు రాకున్నా.. ప్రభుత్వం ఇచ్చే డబుల్ ఇల్లు ఇచ్చినా మేము నగరంలో సొంత ఇల్లు ఉందన్న ధీమాతో హాయిగా గౌరవంగా జీవిస్తామని చెబుతున్నారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటా

ఇక్కడ ఉన్న వారంతా తెలంగాణ ప్రజలే

● వ్యాపారులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఇండస్ట్రియల్ పరిధిలో రాజస్థాన్‌తో పాటు పలు రాష్ట్రాల నుంచి వ్యాపారాలు చేస్తూ ఇక్కడే స్థిరపడిపోయిన వారందరూ తెలంగాణ ప్రజలే అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం ప్రశాంత్‌నగర్ ఇండస్ట్రియల్ పరిధిలో ఉంటున్న పరిశ్రమలు నడుపుకుంటున్న వారితో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. వ్యాపారులు మాట్లాడుతూ, గతంలో ఉన్న టాక్స్‌లు ఒకేసారి మూడు రేట్లు పెంచారని ఇదే విషయమై మున్సిపల్ అధికారులను అడిగితే వారు పొంతనలేని సమాధానం చెప్తున్నారని వారిగోడు వెల్లబోసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎవరూ అధైర్య పడవద్దని తమకు అండగా ఉంటామన్నారు. టాక్స్‌ల విషయంలో మున్సిపల్ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో పాటు పరిశ్రమలకు చెందిన వ్యాపారులు పాల్గొన్నారు.



ప్రశాంత్‌నగర్‌లో వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

రామాలయంలో..

రామాలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో 108 కలశాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి చక్రస్నాన ఘట్టం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. పూజల్లో మాజీచైర్మన్ తులసిరావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

అల్లాపూర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గాయత్రి నగర్ సంక్షేమ సంఘం, సీనియర్ సిటిజన్స్ ఫోరం ఓ ప్రైవేటు ఆస్పత్రితో సంయుక్తంగా నిర్వహించిన ఈ శిబిరాన్ని కార్పొరేటర్ సబీహ బేగం ప్రారంభించగా మెడికల్ క్యాంపులో పాల్గొని అధిక సంఖ్యలో స్థానికులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గైనెకాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్ విభాగాల్లో చేయదగిన ఈసీజీ, టూడీ ఇకో, బీఎండి, ఎత్తు, బరువు వంటి సామాన్య పరీక్షల వరకు అందుబాటులో ఉన్న శిబిరంలో వైద్యులు సలహా అందజేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.కృష్ణారావు, ప్రతినిధులు జితేంద్ర, వెంకట రమణ, విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణారెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు హరిబాబు, కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గాయత్రి నగర్‌లో ఉచిత వైద్య శిబిరంలో చెకప్ చేయించుకుంటున్న కార్పొరేటర్ సబీహ బేగం



వైద్య శిబిరంలో వివిధ రకాల టెస్టులు చేయించుకుంటున్న స్థానికులు

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి సన్మానం

హైదర్‌నగర్, ఏప్రిల్ 13(ఆంధ్రజ్యోతి) : గచ్చిబౌలి డివిజన్ గుల్‌మోహర్‌పార్కు కాలనీలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తయిన సందర్భంగా కాలనీ అసోసియేషన్ కార్పొరేటర్ హమీద్‌పటేల్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆదివారం ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు కాలనీ వాసుల తరఫున శాలువాతో అధ్యక్షుడు ఖాసీం సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీలో అసంపూర్తిగా ఉన్న పనులను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో కాలనీ జనరల్ సెక్రటరీ ఆనంద్ కుమార్, నాగన్న, విల్సన్, కుమార్, గంగిశెట్టి, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, సాగర్, కిరణ్‌కుమార్, అడమ్, శర్మ, మునికుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్న గుల్‌మోహర్‌పార్కు అసోసియేషన్ ప్రతినిధులు, కార్యక్రమంలో హమీద్‌పటేల్

ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాసంలో ఆదివారం ప్రైవేటు ఉద్యోగుల సంఘం డైరీని ఎమ్మెల్యే కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం రాములుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న ప్రైవేటు ఉద్యోగులు, కార్మికుల సంక్షేమానికి కృషిచేస్తున్న తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ డైరీని ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఉద్యోగులకు, కార్మికులకు తాము అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ప్రైవేటు ఉద్యోగ సంఘం నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మట్టి కుండలకు భలే డిమాండ్

బాలానగర్, ఏప్రిల్ 13(ఆంధ్రజ్యోతి): రోజు రోజుకూ ముదురుతున్న ఎండలు.. ఏప్రిల్ నెలలోనే ఇలా ఉంటే రాబోయే మేలో ఎండ తీవ్రత ఎలా ఉంటుందోనని నగర వాసులు బెంబేలెత్తుతున్నారు. పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా మట్టి కుండలకు, రంజన్లకు డిమాండ్ పెరుగుతోంది. అదిలాబాద్, మహారాష్ట్ర, కోల్‌కతా, బెనారస్, బీహార్ ప్రాంతాలలో తయారు చేసిన కుండలు, రంజన్లు, పటువలు, సురాయ్, కూజాలను వ్యాపారులు ఇప్పటికే లారీల్లో దిగుమతి చేసుకుని రోడ్లపక్కన పేర్చి అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. పేదల ఫ్రిజ్‌గా పిలిచే మట్టి కుండలను ధనికులు, ఫ్రిజ్‌లు ఉన్నవారితో పాటు ఎక్కువగా బ్యాచిలర్లు కొనుగోలు చేస్తున్నారని వ్యాపారులు చెబుతున్నారు.



వివిధ రకాల మట్టి కుండలు

'మట్టి కుండలో నీరే మంచిది'

ఫ్రిజ్‌లోని నీరైనా... కూల్‌డ్రింక్ అయినా మట్టి కుండకు... చల్లదనానికి సాటిరాదని వైద్యులు చెబుతున్నారు. ఫ్రిజ్‌లు, రిఫ్రిజిరేటర్ల వాడకం పెరగడం కారణంగా పర్యావరణానికి హాని కలిగి క్లోరో కార్బన్లు విడుదలై ఓజోన్ పొరను దెబ్బతీస్తున్నాయి. ఫ్రిజ్ నీరు తాగడం వల్ల గొంతు సంబంధిత వ్యాధులు వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. అందుకే రోగాలు రాకుండా ఉండాలంటే మట్టికుండ నీరేశ్రేష్ఠమని వైద్యులు అంటున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట 13, వంకాయ 18, బెండకాయ 40, పచ్చి మిర్చి 40, బజ్జి మిర్చి 28, కాకరకాయ 35, బీరకాయ 40, క్యాబేజీ 10, బీన్స్ 65, క్యారెట్ 19, గోబి పువ్వు 18, దొండకాయ 22, చిక్కుడుకాయ 55, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 15, క్యాప్సికం 40, ఆలుగడ్డ 25, కీర 20, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ 18, కంద 85, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 19, మామిడి కాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 60-70, మునగకాయలు 5-6, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 25, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

రాయదుర్గంలో సగరసంఘం కార్యాలయం ప్రారంభం

రాయదుర్గం, ఏప్రిల్13(ఆంధ్రజ్యోతి): రాయదుర్గం సగరసంఘం కార్యాలయాన్ని ఆదివారం బీఆర్ఎస్ అధికార ప్రతినిధి, సోషల్‌మీడియా రాష్ట్ర కన్వీనర్ దినేష్‌చౌదరి, గ్రేటర్ హైదరాబాద్ బీసీ యువగళం అధ్యక్షుడు కిరణ్‌కుమార్ ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దినేష్‌చౌదరి మాట్లాడుతూ, భవిష్యత్‌లో సగర సంఘానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యాలయానికి అవసరమైన వసతులు, ఫర్నిచర్ అందించారు. అనంతరం సంఘం నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సాగర సంఘం అధ్యక్షుడు బాలరాజుసాగర్, ఉపాధ్యక్షుడు డిండి పరందాములు సాగర్, రాములు సాగర్, నవీన్, శాంతన్, సాయి, వేణు, మహేష్, రవీందర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఉమావతి, యోగాగురువులు, స్థానికులు

నిత్యజీవితంలో యోగా భాగం కావాలి: ఉమావతి

హైదర్‌నగర్, ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి): భారతీయ యోగ సంస్థాన్ వార్షికోత్సవాన్ని హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్యనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. యోగాకేంద్రాన్ని జీవ గురుకులం ప్రధానోపాధ్యాయురాలు ఉమావతి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా గురువులు వేసిన ఆసనాలను అభ్యాసకులు ఆచరించారు. ఈ సందర్భంగా ఉమావతి మాట్లాడుతూ, యోగ నిత్య జీవితంలో భాగం కావాలన్నారు. ఆరోగ్య సమస్యలు వచ్చాక యోగాకు వెళ్లేకంటే ముందునుంచే నిత్యయోగ అభ్యాసన ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. దేశవ్యాప్తంగా 4,125 యోగా కేంద్రాలు 29ఏళ్లుగా ఉచితంగా కొనసాగుతున్నాయని నేటి నుంచి ఆదిత్యనగర్‌లో కూడా యోగా సాధన కేంద్రాన్ని ప్రతి రోజు ఉదయం 5.30నుంచి 6.30గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు శేషగిరిరావు, కాలనీ సంక్షేమసంఘం సభ్యులు వెంకటరెడ్డి, రాంబాబాబు, జిల్లా యోగాసంస్థ కార్యదర్శి జ్యోతి, ఆదిత్యనగర్ యోగా సంస్థాన్ ఇన్‌చార్జీ వసుందరదేవి తదితరులు పాల్గొన్నారు.



స్నేహపురి కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్‌తో కాలనీవాసులు

వీధి దీపాలు ఏర్పాటు చేయండి

● మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): నాలా పొడవునా వీధిదీపాలు ఏర్పాటు చేయాలని మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ అన్నారు. ఆదివారం కాలనీవాసులతో కలిసి స్నేహపురి కాలనీలో పర్యటించారు. నూతనంగా కాలనీలో నాలా నిర్మించారని నాలా పనులు పూర్తయినందున్న నాలా పొడవునా వీధిదీపాలు.. స్తంభాలను వెంటనే ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను కోరారు. రాత్రి వేళల్లో కాలనీ పూర్తిగా అంధకారంలో మారిందని వీధికుక్కల బెడదతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే నాలా స్లాబు రోడ్డుకు చాలా ఎత్తులో వేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాలా స్లాబు రోడ్డుకు సమానం చేయాలని వారు కోరారు. సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేలా కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సీహెచ్ సత్యనారాయణ, తిరుపతి, కాలనీ అధ్యక్షుడు వినోద్, వెంకటేశ్వర్‌రెడ్డి, రమేశ్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలుషితనీటితో చేపలు మృత్యువాత


చిన్న పెద్దచెరువులో మృత్యువాత పడిన చేపలు

రాయదుర్గం, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లిలోని చిన్న పెద్దచెరువులో మురుగునీరు కలుస్తుండటంతో చెరువులోని చేపలు మృత్యువాత పడుతున్నాయి. చెరువులో మురుగునీరు కలవకుండా ప్రత్యేకంగా ఇక్కడ ఎస్‌టీపీ ప్లాంట్ ఏర్పాటుచేపట్టినపట్టికి అది పనిచేయక పోవడంతో మురుగునీరు నేరుగా చెరువులో కలుస్తుండడంతో చెరువు కలుషితం అవుతుందని సేవ్ అవర్ లేక్స్ అకౌంట్‌బిలిటీ నీడెడ్ సంస్థ, స్థానిక మత్స్యకార సంఘం ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్‌టీపీ ప్లాంట్ ఉన్నప్పటికీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నిరుపయోగంగా మారిందని, అధికార యంత్రాంగం స్పందించి చెరువులో నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మాధవరావు


ఆర్.కృష్ణయ్య నుంచి నియామక ఉత్తర్వులు అందుకుంటున్న మాధవరావు

గచ్చిబౌలి, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి మండలం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మాధవరావు నియమితులయ్యారు. ఈ మేరకు జాయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను అందుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం నుంచి ఎన్నో పోరాటాలుచేసి విద్య, వైద్యం ఉపాధి రంగాల్లో అవకాశాల కోసం అవిశ్రాంతంగా పోరాటాలు చేసి హక్కులను సాధించుకున్నామన్నారు. అదే స్ఫూర్తితో రాజకీయంగా చట్ట సభల్లో బీసీల జనాభా ప్రకారం దామాషా పద్ధతిలో అవకాశాల కోసం సంఘటితమై కలిసికట్టుగా పనిచేయాలని మాధవరావుకు సూచించారు. శేరిలింగంపల్లి మండలంలో బీసీలను సమన్వయపరచి అవగాహన కల్పించి వారి ఐక్యత కోసం పనిచేయాలన్నారు. అనంతరం అధ్యక్షుడిగా నియమితులైన మాధవరావు మాట్లాడుతూ, తనమీద ఎంతో నమ్మకంతో మండల అధ్యక్షుడిగా నియమించినందుకు ముందుగా కృష్ణయ్య కు ధన్యవాదాలు తెలిపారు. కష్టపడి పనిచేసి నమ్మకాన్ని వమ్ముచేయకుండా బీసీల ఐక్యత కోసం పనిచేస్తానన్నారు. మండలంలో బీసీల సంక్షేమం, అభివృద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు భేరి రాంచందర్ యాదవ్, ఒంగూరి శ్రీనివాస్ యాదవ్, సాయన్న ముదిరాజ్, శ్రీకాంత్, ప్రసాద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎర్లీబర్డ్‌తో రాయితీని పొందండి : ఉప కమిషనర్


పి.మోహన్‌రెడ్డి, ఉప కమిషనర్, చందానగర్ సర్కిల్-21

చందానగర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): సకాలంలో ఆస్తిపన్నును చెల్లించి జీహెచ్‌ఎంసీ అభివృద్ధికి సహకరించాలని చందానగర్ సర్కిల్ 21 ఉప కమిషనర్ పి.మోహన్‌రెడ్డి అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం పన్ను చెల్లింపుదారులు ఏప్రిల్ నెల చివరి వరకు ఆస్తిపన్నును చెల్లించి 5శాతం రాయితీ పొందాలని మోహన్‌రెడ్డి తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరం జీహెచ్‌ఎంసీ ఉన్నత అధికారులు ఇచ్చిన టార్గెట్ కన్నా అదనంగా చేశామన్నారు. అందుకోసం జీహెచ్‌ఎంసీలో పన్ను కట్టడంతో 4వ స్థానం పొంది అవార్డును కూడా పొందామన్నారు. ఎర్లీబర్డ్‌తో పేరుతో ఏప్రిల్ చివరి నాటికి ఆస్తిపన్నును చెల్లిస్తే 5శాతం రాయితీని పొందే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ అవకాశంను పన్ను చెల్లింపుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని సూచించారు. చెల్లింపులు మీ-సేవ కేంద్రాల్లో, సిటిజన్ సెంటర్‌లో, ఆన్‌లైన్‌లో చేయాలని సూచించారు.


మిత్రహిల్స్ కాలనీలో సమస్యలు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

కాలనీలో సమస్యలు పరిష్కరిస్తాం: నార్నె

హైదర్‌నగర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ మిత్రహిల్స్ కాలనీలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై జీహెచ్‌ఎంసీ, ఎలక్ట్రికల్ సిబ్బందితో కలిసి ఆదివారం కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీలో వీధి దీపాలు పనిచేయడం లేదని, కుక్కల బెడద ఎక్కువగా ఉందని చెప్పడంతో తక్షణమే స్పందించి కాలనీలో పర్యటించడం జరిగిందన్నారు. దగ్గరుండి కాలనీలో కొత్తలైట్లు వేయించామని, అదేవిధంగా పలు కాలనీల్లో ప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు, తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రాధాన్యత క్రమంలో సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ కాలనీలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉండటం జరుగుతుందని, డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ స్ట్రీట్ లైట్ సుధాకర్, లైన్‌మెన్ కాళీ, కాలనీ వాసులు పాల్గొన్నారు.


మట్టాణి కొమ్మలతో ఊరేగుతున్న క్రైస్తవులు

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

ఖేల్‌కాలనీ, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): ఈస్టర్‌కు ముందు వచ్చే ఆదివారం రోజున నిర్వహించే ప్లామ్ డే వేడుకలను బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్, ఎంఐజీ కాలనీ, ఎల్ఐజీకాలనీలల్లో గల చర్చీలల్లో క్రైస్తవులు పెద్ద ఎత్తున నిర్వహించారు. గుడ్‌ఫ్రైడే సమీపిస్తుండడంతో అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. గుడ్‌ఫ్రైడేను క్రైస్తవులంతా ఏసుక్రీస్తు మరణించిన దినంగా స్మరిస్తూ పవిత్రంగా భావిస్తారు. ఏసుక్రీస్తు మరణంపొందే ముందు చివరి ఆదివారం రోజు ఆయన మరణాన్ని పురస్కరించుకుని ఏసుక్రీస్తు పడిన శ్రమను స్మరించుకుంటూ ప్రార్థనలు చేస్తారు. మరణానికి ముందు ఏసుక్రీస్తుకు మట్టాణి కొమ్మలతో ప్రజలు భారీఎత్తున స్వాగతం పలికే విధంగా వేడుక నిర్వహించడం క్రైస్తవ సాంప్రదాయం. దీంతో బీహెచ్‌ఈఎల్, ఎంఐజీ కాలనీలలల్లో గల క్రైస్తవులు తెల్లవారు జాము నుండే ప్రార్థనలు నిర్వహించారు. వచ్చే శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆయా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనల కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.


చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న పాస్టర్లు

హైటెక్ నియోజకవర్గం..

సోలార్‌కు ప్రాధాన్యం!

- సౌర విద్యుత్ వినియోగంపై పెరుగుతున్న అవగాహన
- గృహాలు.. అపార్ట్‌మెంట్లపై ఏర్పాటుకు ప్రజల ఆసక్తి
- ప్రభుత్వ సబ్సిడీ.. విద్యుత్ వినియోగంపై తగ్గుతున్న భారం


ఓ ఇంటిపై ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్యానెల్

ఖేల్‌కాలనీ, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): పెరుగుతున్న విద్యుత్ వినియోగం.. విద్యుత్ చార్జీలతో బెంబేలెత్తిపోతున్న అపార్ట్‌మెంట్ వాసులు సౌర విద్యుత్ వినియోగంపై ఆసక్తి కనబరుస్తున్నారు. పెరిగిన ద్రవ్యోల్బణంతోడు విద్యుత్ చార్జీల మోతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారిస్తున్నారు. సౌరవిద్యుత్ ఏర్పాటు, వినియోగంపై అవగాహన పెంచుకోవడంతో పాటు, సామూహికంగా అందరూ కలిసి వాటిని ఏర్పాటు చేసుకుంటుండడంతో నేడు హైటెక్ నియోజకవర్గంగా పేరొందిన శేరిలింగంపల్లిలో పలు అపార్ట్‌మెంట్‌లు, కాలనీల్లో సోలార్ ప్యానల్ వినియోగం పెరిగింది. ఒక్కసారి ఖర్చుచేస్తే ఏళ్లపాటు ఉచిత విద్యుత్‌ను పొందవచ్చు. ఇళ్లు, అపార్ట్‌మెంట్‌లపై సోలార్ ప్యానల్ ఏర్పా టు కోసం కేంద్రం సూర్య యోజన పథకం ప్రవేశపెట్టి రుణాలు ఇవ్వడంతో పాటు రాయితీలను సైతం కల్పిస్తున్నాయి. మరోపక్క పలు బ్యాంకులు సైతం సోలార్ ప్యానల్ ఏర్పాటుకు రుణాలను అందిస్తున్నాయి.


సోలార్ పవర్ కన్వెంటర్

సూర్యయోజన పథకం

కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్యయోజనని తెచ్చింది. ఈ పథకం ద్వారా ఇళ్లపై రాయితీతో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు చేసుకోవచ్చు. తద్వారా ప్రతీనెల 300 యూనిట్ల ఉచిత విద్యుత్ లభిస్తుంది. నెలవారీ విద్యుత్ మిగిలితే, దాన్ని డిస్కంలకు అమ్ముకోవచ్చు కూడా. ఈ పథకం దేశంలోని పలురాష్ట్రాల్లో ఇప్పటికే అమలు చేస్తోంది. వినియోగదారులపై కరెంట్ చార్జీలు తగ్గడంతో పాటు సౌర విద్యుత్ వినియోగం పెరుగుతుంది. తద్వారా విద్యుత్ ఆదా అవ్వడంతోపాటు ట్రాన్స్‌ఫార్మర్‌లపై లోడు తగ్గుతుంది. సోలార్ రూఫ్‌టాప్ యోజన కింద ఇంటిపై ఏర్పాటు చేయాలనుకుంటే కేంద్ర ప్రభుత్వంనుండి 30శాతం సోలార్ ఎనర్జీ సబ్సిడీ పొందవచ్చు. అయితే ఈ సబ్సిడీ కోసం కనీసం 3 కిలోవాట్ల వరకు ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. 3 కిలోవాట్ల నుండి 10 కిలోవాట్ల వరకు ఏర్పాటు చేసుకునే సోలార్ ప్యానల్‌కు సబ్సిడీ వర్తిస్తుంది.

విద్యుత్ ఉత్పత్తి ఇలా..

కిలోవాట్ సోలార్ ప్యానెల్ పెట్టించుకుంటే రోజుకి 4 యూనిట్ల దాకా కరెంటు ఉత్పత్తి అవుతుంది. అదే 2 కిలోవాట్ల ప్యానెల్ పెట్టుకుంటే రోజుకి 8 యూనిట్లు, 3 కిలోవాట్‌ల ప్యానల్‌కు 12 యూనిట్‌ల దాకా విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. దీనిని బట్టి నెలవారీ ఎంత ఉత్పత్తి అవుతుందో.. ఎంత కరెంటు అవసరం ఉంటుందో అంచనా వేసుకోవచ్చు. అయితే వాతావరణం నిత్యం ఒకేలా ఉండకపోవచ్చు. ఎండను బట్టి నెలకు 100 యూనిట్లు కావాలనుకుంటే 1 నుండి 2 కిలోవాట్లు పెట్టించుకుంటే విద్యుత్ ఉత్పత్తిలో హెచ్చుతగ్గులున్నా ఉత్పత్తికి ఆటంకం ఉండదు. ఒక్కసారి ప్యానల్ ఏర్పాటు చేసుకుంటే 25 ఏళ్ల వరకు ఎటువంటి సమస్య ఉండదు. అయితే పదేళ్ల తరువాత బ్యాటరీని మార్చుకోవాలి. అలాగే ఈ ప్యానల్స్‌ను ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి కూడా తేలిగ్గా తీసుకుపోవచ్చు.

రాయితీలు ఇలా..

ఈ పథకం ఇళ్లకు మాత్రమే వర్తించేలా ప్రభుత్వం రూపొందించింది. ఇందులో మూడు రకాల సామర్థ్యాలతో సోలార్ ప్యానెళ్ల ఇళ్లపైకప్పులపై ఏర్పాటు చేసుకోవచ్చు. ఒక కిలోవాట్ కావాలనుకుంటే దాదాపు రూ.70 వేలవుతోంది. కేంద్రం ద్వారా ప్రభుత్వం 30 శాతం రాయితీ ఇస్తుంది. రెండు కిలోవాట్ల కరెంటు కావాలనుకుంటే రూ.1.40 లక్షలు, మూడు కిలోవాట్లకు రూ.2.30 లక్షల వరకు ఖర్చవుతోంది. ఆపై ఏర్పాటు చేసుకునే సామర్థ్యం బట్టి దానికి తగ్గట్టుగా ప్రభుత్వం రాయితీ కల్పిస్తోంది. ప్రస్తుతం సోలార్ ప్యానల్స్ ధర కిలోవాట్‌కు రూ.70 వేల నుంచి లక్ష వరకు ఉంటుందని డీలర్లు చెబుతున్నారు.

సోలార్ వాడుతూ పర్యావరణాన్ని రక్షిద్దాం



ప్రతీ ఒక్కరు సోలార్ విద్యుత్ వినియోగంపైప మొగ్గు చూపాలి. సోలార్ ఏర్పాటుతో పర్యావరణాన్ని కాపాడవచ్చు. విద్యుత్ వినియోగాన్ని తగ్గించడంతోపాటు సౌర విద్యుత్ వల్ల ట్రాన్స్‌ఫార్మర్లపై వత్తిడి తగ్గుతుంది. విద్యుత్ ఆదా అవుతుంది. ఒక్కసారి పెట్టుబడి పడితే 25 ఏళ్ల వరకు వినియోగించుకోవచ్చు. ప్రతీనెల ఆదాతోపాటు అపార్ట్‌మెంట్‌లపై కరెంటు చార్జీల భారాన్ని తగ్గించవచ్చు.

- ఆంజనేయులు, బాలజీనెస్ట్ అపార్ట్‌మెంట్, లింగంపల్లి

ఎలా ఏర్పాటు చేసుకోవాలి?

సోలార్ పవర్ ఏర్పాటుకు ఎన్నో ఏజెన్సీలు ఉన్నాయి. అలాగే ఇంధన అభివృద్ధి అథారిటీని సంప్రదించాలి. ఆన్‌లైన్ ద్వారా అర్జీ చేసుకుని, అధికారులను కలిసి, నిర్ధేశించిన రుసుమును ప్రభుత్వానికి కట్టాలి. బ్యాంకు ద్వారా రుణంతీసుకుని కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలను పరిగణనలోకి తీసుకుంటే తక్కువ ఖర్చుతో ఏర్పాటు చేసుకోవచ్చు. ఒక కిలో వాట్ పవర్ కోసం ఇంటిపై కనీసం 10 నుండి 15 చదరపు అడుగుల ఖాళీ స్థలం ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ అథారిటీని కలిసి సంబంధిత పత్రాలను అర్జీచేసుకోవాలి.

గుల్‌మోహర్ కాలనీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ


ఎమ్మెల్యే గాంధీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్న గుల్‌మోహర్‌పార్కు అసోసియేషన్ ప్రతినిధులు, కార్యక్రమంలో హమీద్‌పటేల్

హైదర్‌నగర్, గచ్చిబౌలి ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ గుల్‌మోహర్ కాలనీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం కాలనీవాసు లు గాంధీని కలిసి కాలనీలో ఇటీవల ప్రారంభించిన సీసీ రోడ్డు పనులు పూర్తి అయిన సందర్భంగా గాంధీని ఘనంగా సత్కరించారు. గుల్‌మోహర్‌పార్కు కాలనీలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తయిన సందర్భంగా కాలనీ అసోసియేషన్ కార్పొరేటర్ హమీద్‌పటేల్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆదివారం ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు కాలనీ వాసుల తరపున శాలువాతో అధ్యక్షుడు ఖాసీం సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీలో అసంపూర్తిగా ఉన్న పనులను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో కాలనీ జనరల్ సెక్రటరీ ఆనంద్‌కుమార్, నాగన్న, విల్సన్, కుమార్, గంగిశెట్టి, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, సాగర్, కిరణ్ కుమార్, అడమ్, శర్మ, మునికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఉద్యోగులు, కార్మికులకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే గాంధీ నివాసంలో ఆదివారం ప్రైవేటు ఉద్యోగుల సంఘం డైరీని ఎమ్మెల్యే కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్, సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం రాములుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న ప్రైవేటు ఉద్యోగులు, కార్మికుల సంక్షేమానికి కృషిచేస్తున్న తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ డైరీని ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఉద్యోగులకు, కార్మికులకు తాము అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ప్రైవేటు ఉద్యోగ సంఘం నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పాపిరెడ్డి కాలనీవాసులు

చందానగర్ ఇన్‌స్పెక్టర్‌కు అభినందనలు

చందానగర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): చందానగర్ పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా బదిలీపై వచ్చిన స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సుంకరి విజయ్‌ను ఆదివారం శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డికాలనీ వాసులు కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాకప్పి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్దం కొండల్ రెడ్డి, వార్డు మెంబర్ పి.రాంబాబు, అసోసియేషన్ సభ్యులు కె.లింగారెడ్డి, కె.రమేష్, సీహెచ్ వేణుగోపాల్‌రెడ్డి, పీఎస్ రెడ్డి, రమణయ్య, తదితరులు ఉన్నారు.




జెండా ఊపి 2కే నడకను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

ఆర్టిజంపై అవగాహన కోసం..

గచ్చిబౌలి, ఏప్రిల్ 13(ఆంధ్రజ్యోతి): ప్రపంచ వ్యాప్తంగా పెరిగిపోతున్న ఆర్టిజం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మారామ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు డాక్టర్ మినదార్ అన్నారు. ఆదివారం గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్టిజంతో బాధపడుతున్న కుటుంబాలు, వారి పిల్లల కోసం 2కే నడక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెయిన్‌బో ఆసుపత్రి పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మంజుల ముఖ్య అతిథిగా విచ్చేసి జెండా ఊపి నడకను ప్రారంభించారు. అనంతరం నగరంలోని వివిధ పేరొందిన ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు మాట్లాడారు. పుట్టిన బిడ్డలు అనేక సమస్యలతో జన్మిస్తున్నారని, అలాంటి సమస్యలను ఆర్టిజం అంటారని వారికి ప్రత్యేక చికిత్సలు ఉన్నాయన్నారు. అలాంటి పిల్లలను ఒంటరిగా వదిలేయలేమని, వారిని జమాజంలోకి తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని తల్లిదండ్రులకు సూచించారు.

ఇలాంటి సమస్యలతో బాధపడుతున్న పిల్లల్లో ప్రపంచవ్యాప్తంగా 90 కోట్ల మంది బిడ్డలు ఉన్నారని విచారం వ్యక్తంచేశారు. తల్లిదండ్రులు నిరుత్సాహపడకుండా వారికి కావాల్సినవి సమకూర్చాలని సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ మంజుల, డాక్టర్ స్వేతారెడ్డి, డాక్టర్ అనదాని లింగప్ప తదితరులు పాల్గొన్నారు.


అల్పాహారం వితరణ చేస్తున్న ఫ్రెండ్స్ కాలనీ పార్కు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

వాకర్స్ అసోసియేషన్ అల్పాహారం వితరణ

చందానగర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూక్తిని నమ్మి వాకర్స్‌కు ఫ్రెండ్స్ కాలనీ పార్కులో ఆదివారం ఉదయం అల్పాహారం పంపిణీ చేశారు. పార్కులో నిత్యం ఉదయం, సాయంత్రం వాకింగ్, యోగా, వ్యాయామం చేసేవారికి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే భావనతో వాకర్స్, క్రీడాకారులకు అల్పాహారం అందజేయడం చాల సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పలు కాలనీల వాసులు తదితరులు ఉన్నారు.


బీఆర్‌ఎస్ అధికార ప్రతినిధి, సోషల్‌మీడియా రాష్ట్ర కన్వీనర్ దినేష్‌చౌదరిని సన్మానిస్తున్న సగర సంఘం నాయకులు

రాయదుర్గంలో సగరసంఘం కార్యాలయం ప్రారంభం

రాయదుర్గం, ఏప్రిల్13(ఆంధ్రజ్యోతి): రాయదుర్గంలో సగరసంఘం కార్యాలయాన్ని ఆదివారం బీఆర్‌ఎస్ అధికార ప్రతినిధి, సోషల్‌మీడియా రాష్ట్ర కన్వీనర్ దినేష్‌చౌదరి, గ్రేటర్ హైదరాబాద్ బీసీ యువగళం అధ్యక్షుడు కిరణ్‌కుమార్ ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దినేష్‌చౌదరి మాట్లాడుతూ, భవిష్యత్‌లో సగర సంఘానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యాలయానికి అవసరమైన వసతులు, ఫర్నిచర్ అందించారు. అనంతరం సంఘం నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సాగర సంఘం అధ్యక్షుడు బాలరాజుసాగర్, ఉపాధ్యక్షుడు డిండి పరందాములు సాగర్, రాములు సాగర్, నవీన్, శాంతన్, సాయి, వేణు, మహేష్, రవీందర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్ సభను విజయవంతం చేయాలి'

రాయదుర్గం,ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ పార్టీ 25వ వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని సీనియర్‌నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. ఆదివారం గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడలో వాల్‌పోస్టర్లు అంటిస్తు కార్యకర్తల్లోజోష్ నింపారు. అందరు కలిసికట్టుగా రజతోత్సవాలు విజయవంతం చేయాలన్నారు.

అంబేడ్కర్ జయంతికి ఏర్పాట్లు

చందానగర్, ఏప్రిల్ 13(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ జయంతి వేడుకను చందానగర్‌లో సోమవారం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. చందానగర్ జీహెచ్‌ఎంసీ కల్యాణ మండపం సమీపంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి రంగులు వేస్తున్నారు. అదే విధంగా పలు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, అపార్ట్‌మెంట్స్ వెల్ఫేర్ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

నిత్య జీవితంలో యోగా భాగం కావాలి: ఉమావతి


కార్యక్రమంలో పాల్గొన్న ఉమావతి, యోగాగురువులు, స్థానికులు

హైదర్‌నగర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): భారతీయ యోగ సంస్థాన్ వార్షికోత్సవాన్ని హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్యనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. యోగా కేంద్రాన్ని జీవ గురుకులం ప్రధానోపాధ్యాయురాలు ఉమావతి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగా గురువులు వేసిన ఆసనాలను అభ్యాసకులు ఆచరించారు. ఈ సందర్భంగా ఉమావతి మాట్లాడుతూ, యోగ నిత్య జీవితంలో భాగం కావాలన్నారు. ఆరోగ్య సమస్యలు వచ్చాక యోగాకు వెళ్లే కంటే ముందునుంచే నిత్యయోగ అభ్యాసన ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. దేశవ్యాప్తంగా 4,125 యోగా కేంద్రాలు 29ఏళ్లుగా ఉచితంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు శేషగిరిరావు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు జిల్లా యోగాసంస్థ కార్యదర్శి జ్యోతి, ఆదిత్యనగర్ యోగా సంస్థాన్ ఇన్‌చార్జీ వసుందరదేవి తదితరులు పాల్గొన్నారు.



నెహ్రూనగర్ బస్టాప్ వద్ద వేచిఉన్న ప్రయాణికులు

గాజులరామారం రూట్‌లో బస్సులు లేక ఇక్కట్లు

షాపూర్‌నగర్, ఏప్రిల్ 13(ఆంధ్రజ్యోతి): గాజులరామారం రూట్‌లో బస్సులు లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. బస్టాప్‌ల్లో గంటల కొద్దీ బస్సుల కోసం వేచి ఉండాల్సి వస్తోందని వాపోతున్నారు. గతంలో మాదిరిగా షాపూర్‌నగర్ నుంచి గాజులరామారం మీదుగా కేపీహెచ్‌బీకి బస్సులను పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జీడిమెట్ల డిపో మేనేజర్ సాధ్యమైనన్ని బస్సులను ఈ రూట్‌లో నడిపేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గతంలో ఉన్న బస్సులను షాపూర్‌నగర్ నుంచి తీసివేసి సికింద్రాబాద్ నుంచి గాజులరామారం మీదుగా కేపీహెచ్‌బీకి నడపడంతో సరిపడ బస్సులు లేక ఇబ్బంది పడుతున్నామంటున్నారు.



శ్మశానవాటికలో మురుగు, చెత్తను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

శ్మశానవాటికను పరిశీలించిన కార్పొరేటర్

● చెత్త, మురుగు పేరుకుపోవడంపై ఆగ్రహం

షాపూర్‌నగర్, ఏప్రిల్ 13(ఆంధ్రజ్యోతి): సూరారం డివిజన్ శివాలయనగర్‌లోని శ్మశానవాటికను కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఆదివారం పరిశీలించారు. శ్మశానంలోకి వస్తున్న డ్రైనేజీ నీటిపై స్థానికులను ఆరా తీశారు. సమీపంలోని ఆలయం నుంచి మురుగునీరు వస్తోందని స్థానికులు కార్పొరేటర్‌తో అన్నారు. శ్మశానవాటికలో పేరుకుపోయిన చెత్తాచెదారం, మురుగునీటి కారణంగా తీవ్ర దుర్వాసన వస్తుండటంతో పారిశుధ్య సిబ్బంది, అధికారులపై ఆయన మండిపడ్డారు. ఇకపై శ్మశాన వాటికలోనికి మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్పొరేటర్ వెంట స్థానిక నాయకులు మహేష్‌గౌడ్, జీహెచ్ఎంసీ సిబ్బంది



వైన్ షాపు ముందు రోడ్డుపై భారీగా పార్కింగ్ చేసిన వాహనాలు

రోడ్డుపైనే వాహనాల పార్కింగ్

● ట్రాఫిక్ సమస్యతో జనం అవస్థలు

నిజాంపేట్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ ప్రధాన రహదారిలో ఉన్న ఏఎస్ వైన్స్ ముందు మద్యం ప్రియులు తమ వాహనాలను రోడ్డు పైనే పార్కింగ్ చేస్తున్నారు. దీంతో నిజాంపేట్ నుంచి బాచుపల్లికి వెళ్లాల్సిన వాహనదారులు ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఎవరైనా వాహనాలను పక్కకు తీయమని అడిగితే మద్యం మత్తులో ఉన్నవారు దాడి చేసే పరిస్థితి ఉంది. దీంతో ఆ మార్గంలో వెళ్లేవారు ఏమీ మాట్లాడకుండా ట్రాఫిక్‌లో అవస్థలు పడుతూనే అక్కడి నుంచి ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు ఏఎస్ వైన్స్ ముందు రోడ్డుపై వాహనాలను అక్రమంగా పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.



పైప్‌లైన్ వేశారు.. మట్టి పూడ్చడం మరిచారు!

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి పురపాలక సంఘం పరిధిలో ఇటీవల మురుగునీటి పైప్‌లైన్‌ను వేశారు. ఈ పనుల్లో భాగంగా సినీ ప్లానెట్ నుంచి ఫాక్స్ సాగర్‌కు వెళ్లే దారిలో పైప్‌లైన్ పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్ మట్టిని గుంతల్లో వేసి పూడ్చలేదు. దీంతో ఆ ప్రాంతంలో భారీ గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.



ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న సొంటిరెడ్డి పున్నారెడ్డి తదితరులు

ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు ఎంతో మేలు

గాజులరామారం, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి):ఉచిత వైద్య శిబిరాల వల్ల పేదలకు మేలు జరుగుతోందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్సీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని లెనిన్ నగర్‌లో లలితా ఆస్పత్రి సౌజన్యంతో మహేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి స్థానికులు సుమారు రెండు వందల మంది వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి వైద్యులు ఉచితంగా మందు అందజేశారు. కార్యక్రమంలో రామిరెడ్డి, శ్యామ్, లాల్‌మహ్మద్, డాక్టర్లు కల్యాణ్, అబ్దుల్ రహీమ్, నర్సులు, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

12 రోజులకోసారి నీటి సరఫరా!

● నీటి ఎద్దడితో అల్లాడుతున్న బాలయ్యనగర్ బస్తీవాసులు
● సమస్య పరిష్కారంపై అధికారుల నిర్లక్ష్యం
● సరఫరా మెరుగుకు చర్యలు తీసుకోవాలని మహిళల నిరసన



బాలయ్యనగర్‌లో ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

గాజులరామారం, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): అసలే ఎండాకాలం.. అరకొర నీటి సరఫరా.. దాహార్తితో అల్లాడుతున్న ప్రజలు.. నీటి సరఫరా మెరుగుకు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చేతులెత్తేయడంతో బస్తీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గాజులరామారం డివిజన్ పరిధిలోని బాలయ్యనగర్‌లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. నగరంలో రోజు విడిచి రోజు నల్లా నీటిని సరఫరా చేస్తుండగా.. ఈ బస్తీలో మాత్రం 12 రోజుకోసారి సరఫరా చేసే నీటిని పట్టుకొనేందుకు మహిళలు బిందెలు పట్టుకొని కళ్లు కాయలు కాసేలా ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. నగరవాసులందరికీ ఎక్కడా కూడా నీటి కొరత లేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ కింది స్థాయి అధికారులు, పట్టించుకోకపోవడంతో కొన్ని బస్తీల్లో నీటి సరఫరా పరిస్థితి అస్తవ్యస్తంగా ఉంది. గతంలో రోజు విడిచి రోజు సరఫరా అయ్యే నీరు ఇప్పుడు రెండు వారాలకొకసారైనా రాకపోవడంతో నీటి కోసం రాత్రింబవళ్లు ఎదురు చూసే పరిస్థితులు నెలకొన్నాయి. ఎప్పుడు వస్తాయో అని ఎదురు చూస్తున్నామని స్థానిక మహిళలు వాపోతున్నారు.

లో ప్రెషర్ సమస్య..

రెండువారాలకోసారి వచ్చే నీరు కూడా లో ప్రెషర్‌తో వస్తోందని, అది కూడా అరగంట కూడా సరఫరా కావడం లేదని బస్తీవాసులు తెలిపారు. ఎండాకాలం కావడంతో నీటి వాడకం పెరిగిందని, ఇంటిల్లిపాదికి ఈ నీరు సరిపోక ఇబ్బంది పడుతున్నామని మహిళలు వాపోతున్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అధికారులు, నాయకులు ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని హామీలు ఇస్తున్నారు గానీ, క్షేత్ర స్థాయిలో వాటిని మలుపర్చడంలో అలసత్వం వహిస్తున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీటి సమస్య జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్తే పైనుంచి వాటర్ సరఫరా సరిగా లేదని, వచ్చిన కాడికి విడుదల చేస్తున్నాం.. మేమేమి చేయాలని అంటున్నారని బాలయ్యనగర్ బస్తీవాసులు అంటున్నారు.

వారానికోసారి పైప్‌లైన్లు తవ్వేస్తున్నారు..

మరమ్మతుల పేరుతో సిబ్బంది వారానికోసారి నీటి పైప్‌లైన్లను తవ్వి వదిలేస్తున్నారని, దీంతో రోజుల తరబడి నీటి సరఫరా జరగడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. జలమండలి ఉన్నతా ధికారులు తమ బస్తీలో పర్యటించి సమస్య తీవ్రతను నేరుగా తెలుసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి నీటి కొరతను తీర్చాలని బాలయ్యనగర్ బస్తీవాసులు వేడుకుంటున్నారు. అయితే, ఈ విషయంపై అధికారుల వివరణ తీసుకొనేందుకు ఆంధ్రజ్యోతి ప్రతినిధి ప్రయత్నించగా, సమస్య పరిష్కా రానికి తమ వంతు ప్రయత్నిస్తున్నామంటూ సమాధానం ఇచ్చారు.

రెండు బిందెలు పట్టుకోగానే బంద్!



ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా చేస్తామని చెప్పిన అధికారులు పత్తా లేకుండాపోయారు. రెండు వారాలకోసారి తాగునీరు సరఫరా చేస్తున్నారు. అది కూడా అరగంట మాత్రమే వస్తోంది. రెండు బిందెలు పట్టుకోగానే నల్లా బంద్ అవుతోంది. ఇదేనా సారూ మీ నీటి సరఫరా తీరు. ఇప్పటికైనా మా బస్తీలోని నీటి సమస్యను పరిష్కరించండి.

- లక్ష్మి, బాలయ్యబస్తీ

బంధువులు వస్తే నానా అవస్థలు



పదేళ్లుగా మేం ఇక్కడ నివాసముంటున్నాం. గతంలో రెండు రోజులకోసారి నీరు ఇచ్చేవారు. కొంత కాలంగా నీరు సక్రమంగా సరఫరా కావడంలేదు. ఇంటికి ఎవరైనా బంధువులు వస్తే నీటి కోసం మేం నానా అవస్థలు పడాల్సి వస్తోంది. కనీసం నాలుగు రోజులకోసారైనా నీటిని సరఫరా చేస్తే మాకు నీటి సమస్య కొంత వరకైనా తగ్గుతుంది.

- మాలమ్మ, స్థానికురాలు

రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్న బీజేపీ

కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి



రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రమాణం చేయిస్తున్న సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి

నిజాంపేట్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు చేపట్టిన 'జైబాపు, జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిజాంపేటలో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ, బీజేపీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతోందని విమర్శించారు. మహాత్మాగాంధీ వారసత్వాన్ని, డా. బీఆర్ అంబేడ్కర్‌ను అవమానపర్చడమంటే యావత్ దేశ ప్రజలను అవమానించినట్లేనని అన్నారు. రాజ్యాంగం గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు బీజేపీ అసమర్థ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే బస్తీ నుంచి బజారు వరకు 'జైబాపు, జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. బూత్ స్థాయి నుంచి మండల, డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నిజాంపేట కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఎంసీ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేటలోని 26,31,32,33 డివిజన్లలో జరిగిన ఈ పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జగదీష్‌యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, జ్యోతి, మధుసూదన్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, సత్య, గంగాధర్, కృష్ణంరాజు, నారాయణరెడ్డి, వందలాది మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ లిఫ్ట్ ఎందుకు ఏర్పాటు చేశారో?

● మూడేళ్లు మూసి ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి లిఫ్ట్



పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): లక్షల రూపాయలతో నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి లిఫ్ట్ నిరుపయోగంగా మారింది. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఐడీపీఎల్ చౌరస్తా సమీపంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిని దాదాపు మూడేళ్ల క్రితం నిర్మించారు. ఈ బ్రిడ్జిపై వికలాంగులు, వృద్ధులు రాకపోకలు సాగించేందుకు వీలుగా లిఫ్ట్‌ను ఏర్పాటు చేశారు. అయితే, లిఫ్ట్‌ను వినియోగంలోకి తీసుకురాకుండా అధికారులు మూసి ఉంచారు. దీంతో వికలాంగులు, వృద్ధులు మెట్లు ఎక్కి బ్రిడ్జిపైకి వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. ప్రజలకు ఉపయోగపడని ఈ లిఫ్ట్‌ను ఎందుకు ఏర్పాటు చేశారంటూ పాదచారులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. వెంటనే ఈ లిఫ్ట్‌ను వాడుకలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా మట్టల ఆదివారం



ఈత మట్టలతో వీధుల్లో తిరుగుతున్న చిన్నారులు, ఫాస్టర్

షాపూర్‌నగర్, ఏప్రిల్ 13(ఆంధ్రజ్యోతి): క్రైస్తవుల ముఖ్య పండుగల్లో ఒకటైన ఈస్టర్ పర్వదినానికి వారం రోజుల ముందు వచ్చే మట్టల ఆదివారాన్ని ఘనంగా జరుపుకున్నారు. సూరారం డివిజన్ సంజయ్‌గాంధీనగర్‌లోని ఇవాంజికల్ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో మట్టల ఆదివారం జరుపుకున్నారు. చర్చి ఫాస్టర్, చిన్నారులు, యువకులు ఈత మట్టలకు పూలను అలంకరించి వీధుల్లో తిరుగుతూ 'దావీదు కుమారుడికి జయము, ప్రభువు పేరిట వచ్చేవాడు స్తుతింపబడునుగాక' అని నినాదాలు చేశారు.

పక్కదారి పడుతున్న చెత్త వాహనాలు

● పరిశ్రమలు, హోటళ్లు, ఆసుపత్రుల్లోని చెత్త సేకరణకు ఎక్కువ ప్రాధాన్యం
● బస్తీలు, కాలనీలపై నిర్లక్ష్యం



జీడిమెట్లలోని ఓ ఆసుపత్రి వద్ద చెత్తను సేకరిస్తున్న జీహెచ్ఎంసీ వాహనం

జీడిమెట్ల, ఏప్రిల్13(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల పరిధిలో శానిటేషన్ విభాగం పూర్తిగా దారి తప్పుతోంది. బస్తీలు, కాలనీల్లో చెత్తసేకరణ కోసం జీహెచ్ఎంసీ అధికారులు కేటాయించిన వాహనాలు ప్రజలకు సరైన సేవలందించడం లేదు. వారానికోసారి చెత్త సేకరణకు వస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డబ్బులు ఎక్కువగా వస్తున్నాయని నిబంధనలను గాలికొదిలేసి కొందరు చెత్త సేకరణ వాహనదారులు పరిశ్రమలు, ఆసుపత్రులు, హోటళ్ల నుంచి చెత్తను సేకరించడానికి ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. దీనికి శానిటేషన్ విభాగం జవాన్లు, ఎస్ఎఫ్ఏలు, ఉన్నతాధికారుల అలసత్వమే కారణమని స్థానికులు ఆరోప్తున్నారు. ఎస్ఆర్ నాయక్‌నగర్, అపురూప కాలనీ, విశ్వకర్మ కాలనీ, సూరారం కాలనీ ప్రాంతాల్లో వారానికి ఒక్కసారి మాత్రమే చెత్తసేకరణకు వస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా శానిటేషన్ విభాగం అధికారులు తమ కాలనీల్లో చెత్త సేకరణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయా కాలనీవాసులు కోరుతున్నారు.

రోడ్డుపైనే స్క్రాప్ దందా



నడిరోడ్డుపైనే రియాక్టర్లను కట్‌చేస్తున్న స్క్రాప్ వ్యాపారులు

జీడిమెట్ల, ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్ రామిరెడ్డినగర్‌లో నడిరోడ్డుపైన్ స్క్రాప్ నిర్వాహకులు దందా నిర్వహిస్తున్నారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నడిరోడ్డుపైనే పెద్దపెద్ద రియాక్టర్లలో వెల్డింగ్ మిషీన్లతో కట్ చేస్తుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని రామిరెడ్డినగర్ వాసులు కోరుతున్నారు.

పార్కు నిర్మాణంలో భారీ అవినీతి!

● జీహెచ్ఎంసీ విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేపట్టాలని స్థానికులు డిమాండ్



రామిరెడ్డినగర్ ఫాక్స్‌సాగర్ పక్కన నిర్మిస్తున్న పార్కు

జీడిమెట్ల, ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు. ప్రజా ప్రయోజనాల కోసం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించ కపోయినా ఇంజనీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. కేవలం తమకు అందుతున్న పర్సంటేజీల కోసం అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని రామిరెడ్డినగర్ ఫాక్స్‌సాగర్ పక్కన దాదాపు కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న పార్కు పరిస్థితే దీనికి ఉదాహరణగా చెప్తున్నారు. కేవలం పార్కు స్థలం చుట్టూ గోడలు కట్టి వదిలేసి బిల్లులు తీసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. జీహెచ్ఎంసీ విజిలెన్స్ విభాగం అధికారులు ఈ విషయంపై దర్యాప్తు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

వేర్వేరు చెరువుల్లో రెండు మృతదేహాలు లభ్యం

దుండిగల్, ఏప్రిల్13 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లోని చెరువుల్లో రెండు గుర్తు తెలియని వ్యక్తుల మృతదేహాలు లభ్యమయ్యాయి. దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని డీపోచంపల్లి చెరువులో 35 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తి శవాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం సాయంత్రం 6.30గంటల సమయంలో స్థానికులు చెరువులో తేలియా డుతున్న శవాన్ని గుర్తించి దుండిగల్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి చెరువులోని శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. శవాన్ని గుర్తించిన వారు దుండిగల్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దూలపల్లి లింగయ్య చెరువులో...

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): దూలపల్లి లింగయ్య చెరువులో గుర్తు తెలియని వ్యక్తి శవాన్ని పోలీసులు ఆదివారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 35 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తి మృతదేహం చెరువులో తేలియాడుతోందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెళ్లి శవాన్ని చెరువు నుంచి బయటకు తీయించారు. మృతుడి కుడిచేతిపై శివ అని టాటూ ఉంది. వంకాయ కలర్ టీషర్టు ధరించి ఉన్నాడు. మృతుడి వివరాలు తెలిసిన వారు పేట్‌బషీరాబాద్ పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

'ఎర్లీ'గా పన్ను చెల్లించు 5 శాతం రాయితీ పొందు

'ఎర్లీబర్డ్'లో పన్ను చెల్లింపునకు ఈనెల 30వ తేదీ వరకు గడువు



కొంపల్లి మున్సిపల్ కార్యాలయం

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీకి వర్తక పన్ను, వాణిజ్య పథకాలపై వచ్చే ఆదాయంతో పోలిస్తే ఆస్తి పన్నుపై వచ్చే ఆదాయమే ఎంతో కీలకం. మున్సిపాలిటీ నిర్వహణ ఖర్చుకు అవసరమైన సాధారణ నిధి సమీకరణ కోసం మున్సిపల్ శాఖ గతంలో మాదిరిగా ఈసారి కూడా ఎర్లీ బర్డ్ స్కీమ్‌ను తీసుకొచ్చింది. ఈ నెల 1 నుంచి 30వ తేదీ వరకు గడువు ఇచ్చిన సదరు శాఖ ముందస్తుగా పన్ను చెల్లించేవారికి 5 శాతం రాయితీని కల్పిస్తోంది. అయితే మొత్తం పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించిన మున్సిపల్ అధికారులు 2023-2024 కంటే 2024-2025 ఆర్థిక సంవత్సరంలో రూ.11.71 కోట్లకు పైగానే పన్నులు వసూళ్లు చేయగలిగారు.

● కొత్త ఆర్థిక సంవత్సరంలో ఎర్లీబర్డ్ ద్వారా ఆస్తి పన్ను క్రమం తప్ప కుండా చెల్లించే వారికి ప్రభుత్వం 5 శాతం రాయితీ ఊరట కల్పించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి అంటే మార్చి 2026 వరకు పన్ను మొత్తం చెల్లిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండకపోగా, చెల్లించే మొత్తంలో 5 శాతం రాయితీ కలిసి వస్తుంది. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో నివాస, దుకాణ సముదాయ ఆస్తులపై పన్నును బకాయి లేకుండా పూర్తిగా చెల్లించిన వారు ప్రస్తుత ఎర్లీబర్డ్ పథకానికి అర్హులు. కాగా, ఆస్తి పన్ను గతంలో రూ. 9.49 కోట్లు వసూళ్లు కాగా, 2024-2025 ఆర్థిక సంవత్సరంలో అదనంగా రూ. 11.71 కోట్లు వసూళ్లు చేశారు. దీంతో ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన మర్రి చిన్నారెడ్డి హెచ్ఆర్‌డీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ అడ్మిన్ స్టేట్ అధికారి డాక్టర్ శ్రీదేవి చేతుల మీదుగా కొంపల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్ కృష్ణారెడ్డి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.



ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న కమిషనర్ కృష్ణారెడ్డి (ఫైల్)

ఎర్లీబర్డ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ముందుగా పన్నులు చెల్లించే వారికి ఎర్లీబర్డ్ పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న 5 శాతం రాయితీని ఇళ్లు, దుకాణ యజమానులు సద్వినియోగం చేసుకోవాలి. గడువు దాటితే వడ్డీతో చెల్లించాలి. రాయితీని అందరూ సద్వినియోగం చేసుకొని, పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి.

- కొంపల్లి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి